ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -258 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 23 జూలై 2025

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాలు...!!

- సీఎం చంద్రబాబు ఆదేశాలు
- వ్యవసాయం, అనుబంధ రంగాలపై సమీక్ష
- నాలుగు గంటల పాటు లోతైన చర్చ
- శాటిలైట్ సర్వే ఫలితాలు బాగున్నాయన్న చంద్రబాబు
- ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచన
- 'కోకో ముంజ్'పై ప్రశంసలు



అమరావతి,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర చర్యలు చేపట్టారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన శాటిలైట్ సర్వే ద్వారా పంటల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వే ఫలితాలు సమగ్ర సమాచారాన్ని అందించాయని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచించారు. ఒకే ప్రాంతంలో ఒకే తరహా పంటల సాగుకు రైతులకు మార్గదర్శనం అందించాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నిరంతర సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారుమిగతాది 2లో...

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి
- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్
- ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ,,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**
ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.మిగతాది 2లో...

# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

- ◆ క్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- ◆ 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి
- ◆ నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు
- ◆ ఫలించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషి



**- అమరావతి జూలై 22 ఆంధ్ర ప్రగతి**
తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలుమిగతాది 2లో...

# మద్యనిషేధం పేరుతో దోపిడీ

- వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం
- నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు
- రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు
- బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**
మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు.మిగతాది 2లో...



2లో.

## తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

- లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



హైదరాబాద్,**జూలై 22 ఆంధ్ర ప్రగతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా మిగతాది 2లో...

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# మాకు ఏది అవసరమో అదే చేస్తాం

- : ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన
- రష్యా నుంచి క్రూడ్ దిగుమతి చేసుకుంటున్న భారత్
- ఇటీవలే అమెరికా హెచ్చరిక
- ఇప్పుడు అదే బాటలో యూరోపియన్ యూనియన్
- జాతీయ ప్రయోజనాలే ముఖ్యమన్న భారత్

2లో.




# నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

- ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం
- ఎస్ఐఆర్ నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడం కోసమేనన్న ఈసీ
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈసీ
- ఎస్ఐఆర్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయన్న ఈసీ



2లో.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మాకు ఏది అవసరమో అదే చేస్తాం

## : ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన

న్యూఢిల్లీ,,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆంక్షలు మరియు పాశ్చాత్య దేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతులపై భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. భారతదేశం తన ఇంధన భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నొక్కిచెప్పారు. ప్రజలకు ఇంధన భద్రత కల్పించాలనే భారతదేశ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు, ముఖ్యంగా యూరోపియన్ భద్రతా సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లో ద్వంద్వ ప్రమాణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. మాకు ఏది అవసరమో అది చేస్తాం అని మిస్రీ స్పష్టం చేశారు.

రష్యా నుంచి ముడిచమురును శుద్ధి చేసి, దాన్నుంచి వచ్చిన ఇంధనాలను, జెట్ ఫ్యూయల్ ను యూరప్‌కు ఎగుమతి చేసే భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై యూరోపియన్ యూనియన్ విధించిన కొత్త ఆంక్షలు ప్రభావం చూపుతాయని అంచనా. ఇప్పటికే, భారతదేశం నుంచి యూరప్ దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులలో గణనీయమైన తగ్గుదల నమోదైంది.

ఇటీవల అమెరికా కూడా రష్యా చమురును దిగుమతి చేసుకుంటే తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతదేశం, చైనా, బ్రెజిల్ వంటి దేశాలను హెచ్చరించింది. ఈ పరిణామాలు భారతదేశం తన ఇంధన అవసరాలను తీర్చడానికి రష్యా చమురుపై ఆధారపడటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత అని తన వైఖరిని పునరుద్ఘాటించింది.

# నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

## ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండదని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ దాఖలు చేసింది.

సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై నిన్న ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బీహార్ ఓటర్ల జాబితాలో మార్పులు చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ మరోమారు తోసిపుచ్చింది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తిస్తోందని తెలిపింది. అయితే, కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఎస్ఐఆర్?ను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి ఈసీ తీసుకొచ్చింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్?ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉన్నందున విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

# తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

## భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

హైదరాబాద్ ,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంతో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో

లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు.

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివార్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాలు...!!

(మొదటి పేజి తరువాయి)

ల్యాండ్ రీసర్వే తర్వాత రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో పాటు వ్యవసాయ రికార్డుల నవీకరణ కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. సమీక్షలో నాలుగు గంటలకు పైగా లోతైన చర్చ జరిగింది. రైతులకు మేలు చేసే సూచనలతో పాటు, జలవనరుల శాఖ అధికారులతో నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. అన్ని కాలువల ద్వారా నీటిని చిట్టచివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలని, నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలతో త్వరలో వర్చువల్ సమావేశాలు నిర్వహించి నేరుగా సంప్రదింపులు జరిపేందుకు సీఎం సిద్ధమయ్యారు.ఏఐ చాట్ బోట్‌తో రైతులకు సహకారం: పంటల ప్రణాళిక, విలువ జోడింపు, సాంకేతిక సహకారం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బోట్‌ను వినియోగించాలని సీఎం సూచించారు. 47.41 లక్షల మంది రైతుల ఈకేవైసీ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించి, ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై దృష్టి: ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గుతోందని, రైతులకు సరైన మార్గదర్శనం ద్వారా వీటిని నియంత్రించాలని సీఎం సూచించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇవ్వడం ద్వారా జపాన్, తైవాన్ వంటి దేశాలకు ఎగుమతులు సాధ్యమవుతాయని తెలిపారు. టాటాతో ఒప్పందం ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్, డ్రోన్ల వినియోగం ద్వారా పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.మొబైల్ రైతు బజార్లు, సూక్ష్మ సేద్యం: నగరాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద మొబైల్ రైతు బజార్ల ఏర్పాటుతో ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, 30 రోజుల్లో కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగును విస్తరించాలని, రాయలసీమలో కాలువలతో పాటు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని సూచించారు. మత్స్య, పశుసంపద రంగాలకు ప్రాధాన్యత: మత్స్యకారులకు సముద్ర మత్స్య సంపద వివరాలను యాప్ ద్వారా అందించాలని, సీవీడ్ సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతపై రాజీ లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించే రైతులకు సబ్సిడీలు అందించాలని ఆదేశించారు. పశు సంపద రంగంలో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు.'కోకో ముంజ్'పై ముఖ్యమంత్రి ప్రశంసలు: కొబ్బరితో తయారు చేస్తున్న 'కోకో ముంజ్' సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం-అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మద్యనిషేధం పేరుతో దోపిడి

(మొదటి పేజి తరువాయి)

అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చార.మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహారించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహారిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

(మొదటి పేజి తరువాయి)

కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢీల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను కలసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సీడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**మామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్ధనని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్దతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**

తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని 12 రూ లకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి 4 రూ సబ్సిడీ ని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

## మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

అమరావతి**జూలై 22 ఆంధ్ర ప్రగతి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయించాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 23 జూలై 2025

# మహిళా భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.



## రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ శ్రీమతి డా.రాయపాటి శైలజ.

**పోక్సో చట్టాలపై అవగాహన తప్పనిసరి. వన్ స్టాప్ సెంటర్ల ద్వారా మహిళలపై జరిగే అక్రమాలు తగ్గుముఖం.**

**మహిళా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాం.**

**బాల్య వివాహాల నిర్మూలనకు కృషి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 22:** మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని వాటి పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం, వైద్యారోగ్యం, జివిస్డబ్ల్యూఎస్ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాల అమ్మాయిలతో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అధ్యక్షతన మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, హక్కులు, మహిళా సాధికారత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం మరియు మహిళా కమిషన్ ప్రాధాన్యతలు, తీసుకుంటున్న చర్యలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ....మహిళా కమీషన్ బాధ్యతలో భాగంగా మహిళా భద్రతా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతోందని, వాటితో పాటు రాష్ట్ర మహిళా కమీషన్ కూడా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాయలసీమ జిల్లాలో విద్యార్థినిలకు మహిళా భద్రతా, సాధికారత పై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మహిళా కమీషన్ కు కళాశాల యువతలు, మైనర్ బాలికలు బాధింపపడటం, మానసిక, శారీరక హింస, ఇతర ప్రలోభాలకు లోనవ్వడం పట్ల వస్తున్న ఫిర్యాదుల పట్ల క్షేత్ర స్థాయిలో పర్యటించి అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇతర జిల్లాలతో పోలిస్తే నంద్యాల జిల్లాకు సంబంధించి కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందన్నారు. అందులో వెలుగొండలో మైనర్ బాలికపై జరిగిన సంఘటన కమీషన్ సుమోటోగా తీసుకొని విచారించడం జరుగుతోందన్నారు. అదే విధంగా మైనర్ బాలికలపై ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తలపెడితే అందుకు పోక్సో శిక్షలు త్వరితగతిన అమలు చేయడం ద్వారా ఇంకొకరు ఈ తరహా పనులు చేసే ఆస్కారం ఉండదన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే దానికి ప్రభుత్వానికి అంటగట్టడం సరికాదని, దాని పట్ల జిల్లా కలెక్టర్ దగ్గర నుండి జిల్లా యంత్రాంగం మొత్తం సదరు అంశంపై స్పందించి నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా పోలీసు శాఖ ఇచ్చిన గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే పది శాతం క్రైమ్ రేట్ తగ్గడం జరిగిందన్నారు. ముఖ్యంగా క్రైమ్ రేట్ పెరగడానికి సోషల్ మీడియా, గంజాయి, దురలవాట్లు కారణం కాబట్టి వాటిని నియంత్రించేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మహిళల సంరక్షణ కోసం దాదాపు 156 శక్తి టీమ్స్ తో పని చేయడంతో పాటు వివిధ హాట్ స్పాట్స్ గుర్తించి అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా కోసం వన్ స్టాప్ సెంటర్స్, శక్తి టీమ్స్ తో సంరక్షణ చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థినిల సంరక్షణ కోసం సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం వల్ల వాటిని సరైన రీతిలో ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా కళాశాలలు, మహిళ పని ప్రదేశాల్లో వారిపై ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వాటి నివారణ కోసం సుమారుగా 96 అంతర్గత కమిటీ ఏర్పడడం జరిగిందన్నారు. అదే విధంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళల జరిగే దురాగతాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టడం జరిగిందన్నారు.

సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలు ఏమిటి, మహిళల రక్షణ, భద్రత, సాధికారతలపై ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరియు మహిళలు, పిల్లల భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ జిల్లాలో పర్యటించడం ఎంతో సంతోషంగా ఉంది. జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు రక్షణ కల్పించడం విషయంలో కూడా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తోంది. అక్కడక్కడ కొంత గ్యాప్ ఉన్న వాటిని గుర్తించి సరి చేసుకుని ముందుకు వెళ్లడానికి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని ముందుకు వెళు _న్నాం. నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ఇక్కడ శిశు గృహ, డిసిపియు యూనిట్, ఒన్ స్టాప్ సెంటర్ లేవు. గత ఒక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవన్నీ ఏర్పాటు చేసుకొని, మహిళా సంక్షేమ శాఖను బలోపేతం చేసుకుని ముందుకు వెళు _న్నాం. ఇంకా స్వరాగ్ భవన్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ రెండు ఇన్స్టిట్యూషన్స్ ఏర్పాటు చేసుకోవాల్సింది. వీటికి ప్రతిపాదించడం కూడా జరిగింది. జిల్లాలో ఆరు ఐసిడిఎస్ ప్రాజెక్టులలో 1663 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వాటన్నిటిని ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నాం. ముఖ్యంగా మొదట్లో జిల్లాలో కుంగిపోయి, ఎదుగుదల లేని పిల్లలు 30శాతం ఎక్కువగా ఉంది. మహిళా శిశు సంక్షేమం, వైద్యారోగ్య శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి పిల్లవాడిని గుర్తించి వారిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల గత ఒక సంవత్సర కాలంలో వీరు 16 శాతానికి రావడం జరిగింది. రాబోయే కాలంలో దీనిని పూర్తిగా నివారించడానికి కృషి చేస్తున్నాం. అలాగే జిల్లాలో బాల్యవివాహాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. తద్వారా చిన్న వయసులో ప్రెగ్నెన్సీ వస్తోంది. వీటిని కూడా పూర్తిస్థాయిలో అరికట్టడానికి రెవిన్యూ పోలీస్ ఐసిడిఎస్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. అంతేకాక ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులు, అత్తమామలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నాం. బాలికలు 10 తర్వాత ఇంటర్, ఆ తర్వాత డిగ్రీ జాయిన్ అయ్యారా లేదా అని పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రసిద్ధి శిశు మరణాలను ప్రతి త్రైమాసికంలో సమీక్షించి జీరో శాతం తేవడానికి కూడా కృషి చేస్తున్నాం. జిల్లాలో 48 హాబిటేషన్లో చెంచు జాతికి చెందిన 2500 కుటుంబాలు, 8వేల జనాభాలో పిల్లలు ఎక్కువమంది ఉన్నారు. అక్కడి మహిళల, పిల్లల పరిస్థితి చూస్తే పరిశుభ్రత చాలా తక్కువగా ఉంటుంది. అక్కడ ప్రభుత్వ శాఖల సేవలపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. జిల్లాలో కుటుంబ కలహాల కారణంగా కూడా మహిళలపై గృహహింస, ఇతరత్రా సమస్యలు ఏర్పడుతుంటాయి. సామాజికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ప్రతి కార్యాలయంలో స్టికర్ల ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త జిల్లా అయినందున ఇంకా చాలా చోట్ల కార్యాలయాలలో బాత్రూములు, మరుగుదొడ్ల సమస్య ఉంది. దీనిని అధిగమించడానికి కూడా కృషి చేస్తున్నాం. మహిళలు, పిల్లల విషయంలో సంరక్షణ సంక్షేమం అంశాలపై రాష్ట్రస్థాయిలో ఒక అవగాహన సదస్సు నిర్వహించాలని చైర్ పర్సన్ ను కలెక్టర్ కోరారు.







సమావేశంలో అడిషనల్ ఎస్పీ జావలి మాట్లాడుతూ... మహిళల భద్రతకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోంది. మహిళలు, కాలేజీల్లో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. వన్ స్టాప్ సెంటర్, సఖి ద్వారా మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాం. ముఖ్యంగా కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి. అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే కాల్స్, లింకులకు స్పందించరాదు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా హెల్ప్ డెస్క్ లైన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలకు ఏదైనా సమస్యలు వస్తే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. అంతకుముందుగా ఐసిడిఎస్ శాఖ జిల్లాలో చేపడుతున్న చర్లపై ఏర్పాటు చేసిన చాయి చిత్ర ప్రదర్శనను కలెక్టర్ తో కలిసి మహిళా కమిషన్ చైర్ పర్సన్ తిలకించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యురాలు బేగం, ఐసిడిఎస్ పిడి లీలావతి, సిడిపివోలు, అనుబంధ శాఖల అధికారులు, కళాశాల యువతులు తదితరులు పాల్గొన్నారు.

---

## శ్రీ దుర్గ బోగేశ్వరా స్వామి ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు.





**ఆంధ్ర ప్రగతి గడివేముల జూలై 22:** సూపరిపాలన కార్యక్రమంలో తొలి అడుగు క్రింద గడప గడపకు చేరుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే క్రమంలో, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గానికి చెందిన గడివేముల మండలం గాడిగరేవుల గ్రామం లోని శ్రీ దుర్గ బోగేశ్వరా స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి క్షేత్రపాలకుడైన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించబడగా, ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి సంపూర్ణ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మంత్రి ఆనం వెంట పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, ఉద్యోగావకాశాల పెంపుపై ప్రత్యేక దృష్టి.

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**





**ఆంధ్ర ప్రగతి ప్యాపిలి/ నంద్యాల, జూలై 22:** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలంలోని ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి మరియు ఉద్యోగావకాశాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారి స్తోందని... ఆ మేరకు జిల్లాలో చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం ప్యాపిలి మండలం మాధవరం గ్రామంలో క్రషింగ్ మరియు పల్వరైజింగ్ యూనిట్ స్థాపన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) కు భూముల కేటాయింపునకు సంబంధించి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జేసి స్థల పరిశీలన చేశారు. ఈ నేపథ్యంలో డోన్ ఆర్డీవో తో కలిసి జేసి ప్రత్యక్షంగా మాధవరం గ్రామాన్ని సందర్శించి, భూవివరాలు, స్థల స్థితి మరియు పరిశ్రమ స్థాపనకు అనుకూలత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలలో అధికారులతో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. అలాగే సదరు గ్రామంలో భూసంవర్గీకరణ మార్పులో భాగంగా మదింపు చేయని వ్యర్థాల భూముల నుంచి అంచనా వేయబడిన భూములుగా మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఏపీఐఐసీకి కేటాయించడానికి సంబంధిత శాఖలకు నివేదికలు పంపడం జరిగిందన్నారు. ఈ చర్యల ద్వారా స్థానిక ప్రాంత అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి మరియు ఉద్యోగావకాశాల పెంపుకు దోహదం కలుగనుందని... వేగవంతంగా చర్యలు పూర్తి చేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో, స్థానిక తహసిల్దార్, రెవిన్యూ, ఏపీఐఐసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్ కార్ట్ బిన్స్ పంపిణీ చేసిన మంత్రి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 22:** నంద్యాల పట్టణంలోని మునిసిపల్ ఆఫీసు నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్ కార్ట్ బిన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెంచుకొని చెత్తాచెదారం రోడ్డు మీద , కాల్వలలో వేయకుండా డస్ట్ బిన్నులు పంపిణీ చేయడం జరిగిందిని, మున్సిపల్ సిబ్బంది కూడా చెత్తను ఏ రోజుకు ఆరోజు తీసివేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు. అలాగే మున్సిపల్ కార్మికుల సేవలో మరవరానివని వారు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను అభినందించారు.



# చిన్నచెరువు లో పూడికలు వ్యర్థాలు తొలగించండి.

.. ఆగస్ట్ లో వినాయక చవితి పండుగా.

...పూడికలు పేరుకుపోవడంతో ,నిమజ్జనం చేసే వినాయక విగ్రహాలు నీటిలో తేలుతున్నాయి.

...పూడికలు ఆ ప్రాంతంలో తీయాలని భక్తులు కోరుతున్నారు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:**
నంద్యాల పట్టణ శివారులోని చిన్న చెరువు పూడికలు,వ్యర్థాలతో నిండిపోయింది.చిన్న చెరువు లో గత 10 ఏళ్లుగా పూడికలు తొలగించలేదని ప్రజలు,భక్తులు పేర్కొంటున్నారు.వందల ఎకరాల్లో చిన్న చెరువు ఉన్న అభివృద్ధి చేయడానికి ఆ శాఖ అధికారులకు,నేతలకు కనిపించడం లేదు.చెరువులో పూడికలతో పాటు చెట్లు ,వ్యర్థాలతో నిండిపోయింది.చెరువు సైతం కొంత ఆక్రమణకు గురైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.చెరువు సమస్య పరిష్కరించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను కలిస్తే నిర్లక్ష సమాధానం వస్తుంది.ప్రజలన్నా,రైతులన్నా ఆ అధికారికి ఎందుకో అంత కోపం.ఇటీవల రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమావేశంలో సైతం అధికారిపై రైతులు పిర్యాదులు చేశారు. ఆగస్ట్ నెలలో వినాయక చవితి పండుగ ఉంది.పండుగ అయిపోయిన తర్వాత వినాయక నిమజ్జనం ఉంటుంది.అంగరంగ వైభవంగా నిమజ్జనం జరుగుతున్నా ,విగ్రహాలు నిమజ్జనం చేస్తే పూడికలు తొలగించకపోవడంతో విగ్రహాలు నీళ్ళ పై తేలియాడుతూ ఉంటాయి.వేసవి కాలంలో నీళ్ళు లేనప్పుడు పలుమార్లు అధికారుల వద్దకు వెళ్ళినా పలితం కనిపించలేదని కొందరు భక్తులు కె.ఎస్.కె.న్యూస్ దృష్టికి తీసుకొచ్చారు.వర్షాలు పడటం వాళ్ళు చిన్న చెరువులో నీళ్లు ఉన్నాయి.నిమజ్జనం దృష్టిలో పెట్టుకొని కనీసం ఆ ప్రాంతంలో పూడికలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.గతంలో అపర ధన కర్ణుడు ,మాజీ ఎంపీ,దివంగత నేత ఎస్.పి.వై.రెడ్డి సొంత నిధులతో చిన్న చెరువు లో పూడికలు తొలగించే పని మొదలు పెట్టడంతో ప్రజలు సంతోషించారు.పట్టు మని పది రోజులు అయిందో లేదో ఒక రాజకీయ నాయకుడికి స్వార్థం పెరిగింది.చిన్న చెరువులు పూడికలు తొలగిస్తే ఆయనకు పేరు వస్తుందని ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నాయకులకు చెప్పి పూడికలు తొలగించకుండా చేయడంతో అప్పట్లో పెద్ద దుమారం రేగింది.రాజకీయ నాయకులు,అధికారులు ఇప్పటికైనా చిన్న చెరువులో పూడికలు రాజకీయాలకు అతీతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కెఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం.

తెలుగు తల్లి ఉద్యానవనం పరిశుభ్రంగా ఉంచండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 22:**
నగరంలోని కెఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. మంగళవారం స్థానిక కాదర్బాద్ నరశింగరావ్ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, తెలుగు తల్లి ఉద్యానవనాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా పాఠశాలకు డ్రైనేజ్ వసతి కల్పించడం, ప్రహరీ గోడను ఎత్తు పెంచాలని, పురుషులకు, మహిళలకు వ్యక్తిగత టాయిలెట్స్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో పేరుకుపోయిన మట్టి దిబ్బలను నెల రోజులలోపు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాన్ని వచ్చే నెల ఈ పాఠశాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం తెలుగు తల్లి ఉద్యానవనం వాకింగ్ ట్రాక్ లో కలెక్టర్ కలియ తిరిగి పారిశుద్ధ్యం అంశాలను పరిశీలించారు. ఉద్యానవనం లోపల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిన్నారులకు సంబంధించిన ఆట పరికరాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యానవనంలో నీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యానవనానికి వచ్చే సందర్శకులకు సరిపడా బెంచ్ లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ శేషన్న, డిఈఓ జనార్ధన్ రెడ్డి, కెఎన్ఎం ప్రధాన ఉపాధ్యాయుడు అసదుల్లా హుస్సేన్, కార్యదర్శి దస్తగిరి, పద్మజ, సర్తాజ్, షరీఫ్, గురురాజ, ముజాహిద్, రఫీ, ప్రభాకర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుడు కాని వాడు జ్ఞానికాలేడు.

డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.

ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి కొత్తపల్లి జూలై 22:**
భక్తిలేనిది జ్ఞానం కలుగదని, మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి భక్తి భావనను అలవరచుకోవాలని, జ్ఞానానికి మించిన సంపద ఈ సృష్టిలో ఏమీ లేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలోని శ్రీ నందీశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైరెడ్డి నిత్యలక్ష్మి, నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు టి.మధుసూదన్ రెడ్డి, స్థానిక అర్చకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు, భజన బృందం సభ్యులు నారాయణ, శివన్న, పుల్లయ్య, దత్తు శివన్న, మహేష్, ప్రవీణ్, హేమంత్ సాయి, బాణ రామిరెడ్డితో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గ్రామంలో హరినామ సంకీర్తన నిర్వహించారు.

# మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి శ్రీ మద్దులేటి నరసింహ స్వామి ఆశీస్సులు.



**ఆంధ్ర ప్రగతి రంగాపురం జులై 22:**సూపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా నేడు నంద్యాల కు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి సాదర స్వాగతం పలికిన మైనారిటీ మరియు న్యాయ శాఖ మంత్రి ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులుస్వాగతం పలికిన అనంతరం మంత్రి ఆనం కు వేద మంత్రోచ్చారణ మధ్య స్వామి వారి ఆశీర్వాదం అందించిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ఉప కమిషనర్ మరియు ఆలయ ఈఓ యం. రామాంజనేయులు వేద పండితులు, సిబ్బంది.ఈ కార్యక్రమం లో కర్నూల్ ఉప కమిషనర్ గురు ప్రసాద్ మరియు అసిస్టెంట్ కమిషనర్ మోహన్ కూడా పాల్గొన్నారు.౦

# క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధ్రుడత్వం.

మాజీఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 22:**నంద్యాల నియోజకవర్గ స్థాయి జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా మధు, ప్రధానకార్యదర్శి శివశంకర్రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అబ్రహాం, సహాయకార్యదర్శులు సాయివర్మ, ప్రధీప్, ఉపాధ్యక్షుడు గిరి, కోశాధికారి మిద్దె చార్లెస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మంగళవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని మర్యాధపూర్వకంగా కలిసి ఆయను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... అనునిత్యం వార్తల సేకరణలో ఎంతో బిజీగా జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్ట్ లు క్రీడలు కొంత మేర మానసిక ప్రశాంతతను కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలు, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా ఉండాలని సూచించారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేక అభినందిస్తూ, క్రీడల నిర్వహణకు, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రఘునాథరెడ్డి, అలాబకాష్, శివ,మల్లేష్ నాయక్, చోటన్నాసింగ్, నూర్బాష, నిరంజన్, భరత్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమనందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం.

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 22:**నంద్యాల పట్టణంలోని నవనందులలో ఒకటైన శ్రీ ప్రథమనందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి ఆనం నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రథమనందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై మంత్రి ఆనంతో చర్చించారు. ఆలయ మాడవీధులు మరియు నీళ్ల ట్యాంక్ నిర్మాణం కోసం నిధులు విడుదల చేయాలని దేవాదాయ శాఖ మంత్రిని కోరారు. అనంతరం మంత్రి ఆనం తనకు ఎస్టిమేషన్ పంపిస్తే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రులు ఫరూక్ మరియు ఆనంలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి హయాంలో ఆగిపోయిన టిట్కో ఇల్లు త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం.

మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 22:**
నంద్యాల పట్టణంలో 27 వ వార్డ్ లో కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం 21 వ రోజు దేవనగర్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొనడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉయ్యూరు లోని 27 వ వార్డులో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆగిపోయిన టిట్కో ఇల్లు త్వరలోనే పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెబ్బతిన్న రహదారులను బాగు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం 27వ వార్డు మొత్తం పర్యటించి స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు తెలియజేయడం జరిగింది సానుకూలంగా సమస్యలపై స్పందించిన మంత్రి ఫరూక్ పై ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో వార్డు, బూత్,యూనిట్ ఇంచార్జి లు, వార్డు అధ్యక్షులు, ఇంకా వార్డులోని పలువురు నాయకులు ,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 23 జూలై 2025

# గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 22:**
మంగళవారం నాడు మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా గాజులపల్లి గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగినది. మండలంలోని అన్ని గ్రామాలలో ఖరీఫ్ 2025 కు సంబంధించి పంట నమోదు కార్యక్రమము చేస్తున్నామని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి తాము వేసిన పంటలను సర్వేనెంబర్ వారీగా నమోదు చేయించుకోవాలని, ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట బీమా వర్తిస్తుందని అదేవిధంగా పంట నష్టపరిహారం గానీ, ప్రభుత్వము రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్న ఈ పంట తప్పనిసరి కావున రైతులకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరడం జరిగినది. కౌలు కార్డు తీసుకున్న రైతులకు వారి పేరు మీదనే పంట నమోదు చేయడం జరుగుతుందని ఎవరైనా కౌలు రైతులు ఉంటే వెంటనే సంబంధిత ఆర్ ఎస్ కె సిబ్బందిని గాని, వీఆర్వో ను గాని కలిసి సిసిఆర్సి కార్డ్స్ తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదని రైతులకు తెలియజేయడం జరిగినది. ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరి పంటలో వేయాలని, అదేవిధంగా జింక్ సల్ఫేట్ ను బాస్వరం ఎరువులతో కలిపి వాడరాదని, మూడు లేదా నాలుగు రోజులు తేడా ఉండేటట్లు చూసుకోవాలని తెలియజేయడం



జరిగినది. దుక్కిలో పొటాషియం ఎరువులను వాడాలని తెలియజేయడం జరిగినది. అన్నదాత సుఖీభవ కు సంబంధించి గ్రీవెన్స్ ఉన్న రైతులు వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి గ్రీవెన్స్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని, భవిష్యత్తులో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ సంక్షేమ ఫలాలు అందే అవకాశం ఉందని తెలియజేయడం జరిగినది. ఉద్యాన అధికారి హరేంద్ర గమాట్లాడుతూ అరటిలో సిగతోక ఆకు మచ్చ తెగులు నివారణకు క్లోరోతలోనిల్ అనే మందును 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని, సూక్ష్మదాతు లోప నివారణకు ఫార్ములా-4 రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఖరీఫ్ - 2025 సంవత్సరానికి గాను నంద్యాల జిల్లాలో వాతావరణ ఆధారిత భీమా కింద అరటి పంట ఎంపిక అవ్వడం జరిగిందని, అరటి పంటకు ఎకరాకు రూ. 2750/- ప్రీమియం చెల్లించి, కామన్ సర్వీస్ సెంటర్/మీసేవ సెంటర్/బ్యాంకు/భీమా కంపెనీ ద్వారా నియమించిన మధ్యవర్తులు ద్వారా చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఇన్సూరెన్సు చేసుకోవడానికి చివరి తేదీ జులై -31 వ తేదీ కావున మండలం లోని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి , ఉద్యాన అధికారి హరేంద్ర, వెటర్నరీ సిబ్బంది, ఏఐసి ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శశిధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయం వద్ద మోగిన సైరన్.



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జూలై 22:** శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద పోటెత్తుతోంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతికి శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. దీంతో సైరన్ మోగించిన అధికారులు పరిసర ప్రజలు, మత్స్యకారులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఏ క్షణమైనా జలాశయం గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

# నంద్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

## -ఆగస్టులో రాష్ట్ర మహాసభలు. -సెప్టెంబర్ లో జాతీయ మహాసభలు.

## -సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:**
ఈ నెల 30, 31 తేదీల్లో డోన్ లో జరుగనున్న నంద్యాల 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, అలాగే ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలులో జరుగబోయే రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 25వరకు చండీగఢ్ లో జరగబోయే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న ఈవేళ మహాసభలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే డిసెంబర్ 26న ఖమ్మంలో శత వార్షికోత్సవ ముగింపు సభ భారీ ఎత్తున జరుగనున్నట్లు తెలిపారు. అంతకుముందు డిసెంబర్ 24, 25 తేదీల్లో వివిధ దేశాల కమ్యూనిస్టు నాయకులతో అంతర్జాతీయ సదస్సు విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సుకు చైనా, రష్యా, వియత్నం క్యూబాలతో పాటు వివిధ దేశాల కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు సైద్ధాంతిక, రాజకీయ ప్రణాళికలను ఈ మహాసభల్లో రూపొందించనునట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో టిడిపి, వైకాపాలే పదవులు అనుభవిస్తున్నాయని, వాటికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న చంద్రబాబు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, నేడు అవే స్మార్ట్ మీటర్లను అదాని కాంట్రాక్టర్ తో ప్రజలకు, రైతులకు అంట కట్టేందుకు చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికార టిడిపి, ప్రతిపక్ష వైకాపా రెండు మోడీకి భజన చేస్తున్నాయని



విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలపై సిపిఐ బాధ్యతాయుతంగా పోరాడుతూనే ఉంటుందన్నారు. బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా సిపిఐ ఎదుగుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకోసారి గ్రామ స్థాయి నుండి పై స్థాయి వరకు సిపిఐ సంస్థగత ఎన్నికలను నిర్వహించుకుంటుందన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో రైతు భరోసా ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టత లేదని, సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సిపిఐ రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా సమస్యలపై చర్చించి ప్రజలకు, కార్మిక, కర్షకులకు మేలు చేసేందుకు కృషి చేస్తూ పోరాటాలకు సన్నద్ధమవుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి, యువజన, విద్యార్థి, కార్మిక, కర్షకుల కోసం సీపీఐ అండగా ఉండేందుకు జిల్లా సభల్లో విస్తృతంగా చర్చించబోతున్నట్లు తెలిపారు. జూన్ 30వ తేదీన డోన్ లో భారీ ప్రదర్శన ఉంటుందని, అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, రామాంజనేయులు, రామచంద్రయ్య తదితర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి విడుదల కోసం గేట్లు ఎత్తుతున్నాడని, మరి అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు కావాల్సిన నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. 2017 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ,భాస్కర్. మోట రాముడు.సిపిఐ పట్టణ కార్యదర్శి. ప్రసాద్. ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు మురళీధర్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న. ఏఐవైఎఫ్. జిల్లా కార్యదర్శి. నాగ రాముడు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు సిపిఐ సీనియర్ నాయకులు.సంజీవులు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. శివయ్య ప్రతాఫ్. భార్గవ్ వెంకట శివుడు. సుబ్బారెడ్డి. నారాయణ ప్రభాకర్. సామెల్. హరినాథ్. నరసింహులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మీదేవి.డోన్ లక్ష్మీదేవి. సుశీలమ్మ.తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని క్షేత్రం లో ప్రత్యేకంగా రాహు,కేతు పూజలు..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. జులై 22:**
పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం,



అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్బ క్రిష్ణయ్య శర్మ, నాగ శేషఫణి శర్మ, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు, కావీటి లక్ష్మీ రమణ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా రాహు కేతు పూజలు, సంతానం లేని వారు, కళ్యాణం కాని వారు, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నవారు 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# ఇసుకపల్లి మహిళల ఆషాఢ శోభ : జగజ్జననికి అమ్మవారికి సారె సమర్పణ.

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూలై 22 :**
సిరివెళ్ల మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నంద్యాలలో కొలువైన శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి పట్టుచీరను సమర్పించారు. సాంప్రదాయబద్ధంగా, మేళతాళాలతో కూడిన అంగరంగ వైభవంగా ఈ పుట్టింటి పట్టుచీర ఊరేగింపు



జరిగింది.ఆషాఢ మాసం హిందూ సంప్రదాయంలో విశిష్టమైనది. ఈ మాసంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు వంటి మంగళద్రవ్యాలను సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. దీనిలో భాగంగానే ఇసుకపల్లి గ్రామానికి చెందిన భక్తురాల్ల బృందం, గ్రామం నుండి ప్రత్యేకంగా పుట్టింటి సారెను, పట్టుచీరను జగజ్జనని అమ్మవారికి సమర్పించడానికి నంద్యాలకు చేరుకున్నారు.ఈ ఊరేగింపులో పాల్గొన్న మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, భజనలు చేసుకుంటూ ముందుకు సాగారు. మేళతాళాల ధ్వనులు, భక్తుల జైజై ధ్వానాలతో నంద్యాల వీధులు మారుమోగాయి. ఈ దృశ్యం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయానికి చేరుకున్న అనంతరం, పట్టుచీరను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు మహిళలు తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాల గురించి అడిగితే వ్యంగంగా మాట్లాడడం సరికాదు.

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా.

**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జూలై 22:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం మూడు నెలల కాలం కావస్తున్నదని, అయితే నాడు ఎన్నికల సందర్భంగా ప్రజల వద్దకు తీసుకువచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అనులు గురించి ఎవ్వరు అడిగినా వారి నాలుకలు ముందం అయ్యాయని వ్యగ్యంగా అవమానకరంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం ఎంతో దారుణంగా ఉందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో ఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం గోస్పాడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పిపి జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రహల్లాదరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, పీపీ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమన్, వైస్ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర శ్రీలంకలా మారిందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను నాశనం చేశాడని ఆరోపిణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు రాష్ట్రంలో సంపద





సృష్టించాను, ఆర్థిక వ్యవస్థ చాలా బాగుందని చెబుతున్నాడని, అయితే ఆయన ప్రజలు ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను ఎందుకు అమలు చేయలేదని సూటిగా ప్రశ్నించాడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాడు రాష్ట్రంలో 60వేల మంది మహిళలు, బాలికలు మాయమైపోయారని కేంద్ర ఇంటల్ జెన్సీ రిపోర్ట్ ఇచ్చిందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేశాడని, అయితే మాయమైపోయిన వారిని ఈ కూటమి ప్రభుత్వం రక్షించి తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. డ్రగ్స్ ఉన్నాయని ఆరోపించి నిరూపించలేక పోయారని, ఇది కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ఒక ప్రణాళిక పరంగా విమర్శలు, ఆరోపణలు, బురదజల్లే కార్యక్రమాన్ని కూటమి నేతలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని పేర్కొన్నారు. కూటమి నేతల మోసాలను ప్రజలకు తెలియజేసేందుకు బాబు ష్యూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో చంద్రబాబు మోసాలను ఎండగట్టాలని ప్రజలకు నిజాలు తెలియజేయాలని వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను కోరారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా చూసేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు శక్తి టీం అవగాహనకార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 22:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ శక్తి టీం మహిళా పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి 100 112 ,1930 నంబర్లపై అవగాహన



కల్పించడం జరిగింది.ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అత్యవసర సమయంలో ఒకే (%SOS%) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.“ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని” మన భద్రత మన చేతుల్లోనే ఉంది” అని తెలియజేశారు.

# నేర నియంత్రణకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్.

## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 22:**నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు వాహన తనిఖీలు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు ,సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పిల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు,ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేసారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి.ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅని సూచించారు.మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 అందుబాటులో ఉంటుంది.అత్యవసర సమయంలో ?? బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు.మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# స్కూల్స్ ఫర్ రైజింగ్‌లో ఎన్టీఆర్ జిల్లాకు అన్యాయం

## మరిన్ని పాఠశాలలను ఎంపికచేయాలన్న ఎంపి కేశినేని

న్యూఢిల్లీ,**జూలై 22 ఆంధ్ర ప్రగతి** కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎన్టీఆర్ జిల్లాకి పాఠశాలల కేటాయింపు చాలా తక్కువగా ఉన్న అంశాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో మంగళవారం ప్రస్తావించారు. రూల్ నెంబర్ 377 కింద ఎన్టీఆర్ జిల్లాకు పీఎం-శ్రీ పాఠశాలల కేటాయింపుపై పున: సమీక్షించి, మరిన్ని పాఠశాలల మంజూరు చేయాలనే అంశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ లేవనెత్తారు. పాఠశాలల ఎంపికలో ఎన్టీఆర్ జిల్లాకు తక్కువ ప్రాతినిథ్యం దక్కిందని ఎంపీ కేశినేని శివనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశల్లో జిల్లాలో మొత్తం 827 పాఠశాలలను బెంచ్‌మార్క్ చేసినప్పటికీ, వాటిలో 550 పాఠశాలలు అర్హత ప్రమాణాలను చేరుకున్నప్పటికీ, కేవలం 27 పాఠశాలలకే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ ఎంపిక శాతం కేవలం 4.9 శాతంగా ఉండటం ఏపీలోనే అత్యల్పమని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వం మొత్తం 62 పాఠశాలలను కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినప్పటికీ, వాటిలో 56శాతం పైగా పాఠశాలలు తుది ఎంపికలోకి రాకపోవడం బాధకరమని అన్నారు. జిల్లాలో జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలు నడుస్తున్నాయనీ, విద్యా మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని గుర్తుచేస్తూ, ఎంపిక ప్రక్రియను పున:సమీక్షించాలని, మరిన్ని పాఠశాలలను ఎన్టీఆర్ జిల్లాకు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# క్వార్ట్జ్ కేసులో అక్రమాల పుట్ట

## మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం?



నెల్లూరు,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు- సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు- అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ- పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కనస్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు- పోలీసుల విచారణలో తేలింది.

# మన దేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం.

## డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష. - సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 22:** జూలై 22 న మన దేశ త్రివర్ణ పతాకం మన భారత రాజ్యాంగ పరిషత్ లో ఆమోదించిన దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణంలో పట్టణ పోలీస్ స్టేషన్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష అధ్యక్షతన మన భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య రూపొందించిన మన దేశ త్రివర్ణ పతాకం భారత రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన దినోత్సవం సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సినిమా ప్రొడ్యూసర్ మహేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు





అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.ప్రతి సంవత్సరం జూలై 22న జాతీయ జెండా దినోత్సవాన్ని పాటిస్తారు. ప్రతి పౌరుడు దేశభక్తి పెంపొందించుకోవాలని డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, తెలిపారు.పింగళి వెంకయ్య ఆగష్టు 2, 1878జన్మించారు.స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.19 ఏళ్ల వయసులో దేశభక్తితో దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బోయర్ యుద్ధంలో ఉత్సాహంగా పాల్గొన్నాడు. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశాడు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. పింగళి వెంకయ్య భారత జాతీయోద్యమంలోని వివిధ ఘట్టాలలోపాల్గొన్నాడు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం,ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించిన మహానుభావులు. శ్రీ పింగళి వెంకయ్య జూలై 4, 1963 దివంగతులైనారు.ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతానందన్ కు ఘన నివాళు లు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:**

కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి. ఎస్.అచ్యుతానందన్ కు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి డి.లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, మౌలాలి, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,జె వి వి జిల్లా కన్వీనర్ రామరాజు, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, వెంకట్రావు, సురేష్,శ్రీను వీరితో పాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం లో పదహారేళ్ళకే పాల్గొని, 18 ఏళ్లకే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కేరళ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను నిర్మించడమే కాకుండా 1964 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఏర్పడిన నాటి కేంద్ర కమిటీ సభ్యులు ఒక్కరని, నాటి నుండి అనేక పోరాటాలు చేస్తూ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు గా, కేంద్ర కమిటీ సభ్యులుగా,కేరళ రాష్ట్ర కార్యదర్శిగా అచ్యుతానందన్ గారు ఉన్నారని,ఆయన ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజలకు సేవ చేయడమే పనిగా పెట్టుకుని 44 ఏళ్లకే ఎమ్మెల్యేగా గెలిచి, లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరఫున మూడుసార్లు కేరళ ప్రతిపక్ష నేతగా వ్యవహరించడమే కాకుండా 2006 నుండి 2011వ సంవత్సరంలో దేశంలోనే అతిపెద్ద వయస్కుడిగా 82వ ఏళ్లలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని కేరళ లో ఐటీని స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చి కేరళ ను అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత వారికే దక్కుతుందని, ప్రజల ఇబ్బందులను చూసి ప్రజలకు సంక్షేమ పథకాలకు నాంది పలికిన నాయకుడని అవినీతికి వ్యతిరేకంగా రాజీ పడని రీతిలో పరిపాలన సాగించి కేరళ రాష్ట్రంలో ఆదర్శవంతమైన నాయకుడిగా ముఖ్యమంత్రిని అనే గర్వం లేకుండా సాదాసీదాగా జీవించి ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అని, ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 14 నెలలపాటు జైలు జీవితం గడిపి అనంతరం పట్టుదలతో ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పోరాటాలను నిర్వహించిన మహోన్నత వ్యక్తి అచ్యుతానందన్ గారని, ప్రజలందరికీ కూడా కూడు, గూడు,విద్యా, వైద్యం అన్ని సమపాళ్లలో లభించినప్పుడే నిజమైన ఆనందం అంటూ పోరాటాలను నిర్వహించి నాడని ఆయన కలగన్న కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని,ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలలో రాజీ లేకుండా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు.

# ఐక్యతకు నిదర్శనం జాతీయ జెండాను పట్టుకోవడం.

## - నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు






**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 22:**

నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు న నేషనల్ ఫ్లాగ్ డే ను కార్యక్రమమును ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల జిల్లా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా హాజరయ్యారు. యుగంధర్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం ఐక్యతకు నిదర్శనము జాతీయ జెండాను పట్టుకోవడం గర్వంగా భావించాలి.

యువత ఆకర్షణకు లోను కాకుండా తమ ఎదుగుదలకు ప్రయత్నం చేయాలని క్రమశిక్షణతో ఉంటే పోలీసల అవసరం ఉండదని అన్నారు. భారతదేశ జాతీయ పతాకాన్ని ఆమోదించిన రోజు ఈరోజు. జాతీయ జెండా చిరిగిపోతే కాల్చివేయాలి. ఎక్కడపడితే అక్కడ వేయకూడదు. డస్ట్ బీన్లో వేయకూడదు. జాతీయ జెండాను అందరూ గౌరవించాలి. జాతీయ జెండా యొక్క గొప్పతనాన్ని మన తాత ముత్తాతలను అడిగితే ఎంతో గర్వంగా చెబుతారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి. అలాగే దేశభక్తిని కలిగి ఉండాలి దేశం పట్ల సమాజం పట్ల గౌరవం ఉండాలి.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా గురించి నేషనల్ ఫ్లాగ్ డే ప్రాధాన్యతల గురించి మీరు తెలుసుకోవాలి జాతీయ జెండాను నిర్లక్ష్యం చేయకూడదు.మనమంతా ఒక్కటే కుల మతాలకతీతంగా జాతీయ జెండాను మోస్తూ భవిష్యత్తులో మనకు ఇంకా మంచి జరగాలని కోరుకోవాలి. ఇజ్రాయిల్ వంటి దేశాలలో ప్రతి పౌరుడు ఒక సైనికుడే.

అలాగే మన భారతదేశంలో అపారమైన యువత ఉన్న దేశం. మనదేశంలో కూడా ప్రతి పౌరుడు ఒక సైనికుడు కావాలి కానీ మన దురదృష్టం కొద్దీ క ం ల వ ం తా ల ం గా విడిపోయి సైనికులు కాలేకపోతున్నము. ఎన్సిసి క్యాటెట్స్ జాతీయ జెండా యొక్క ప్రాధాన్యాన్ని తెలుసుకొని మీకు ఉన్న అవకాశాల వల్ల సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని సంకల్ప బలము ఉండాలని అన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన పనులు చేస్తూ దేశం గర్వపడే పరిస్థితులలో యువత విద్యార్థులు ఉండాలని. సెల్ ఫోన్ వల్ల అమూల్యమైన మీ సమయాన్ని వృధా చేసుకోకూడదని అన్నారు.

కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ జులై 22 న భారతదేశం జాతీయ పతాకాన్ని ఆమోదించిన రోజు. అందుకే దాదాపుగా 100 మీటర్ల పొడవున్న జాతీయ పతాకాన్ని మా కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ కళాశాల విద్యార్థులు జాతీయ పతాకాన్ని పట్టుకొని ర్యాలీ చేస్తున్నాము. యువత దేశం పట్ల అనుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని మనసు గుండెల నిండా జాతీయ భావన స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. నంద్యాల జిల్లా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ జాతీయ జెండా అంటే రంగులు మాత్రమే కాదు మన జాతీయ జెండా త్యాగము, ఐక్యత,స్వాతంత్ర స్ఫూర్తి కలిగించే పతాకం అని అన్నారు. జాతీయపతాకాన్ని గౌరవించాలి అని గర్వంగా సెల్యూట్ చేయాలని అన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ.. జాతీయ పతాకాన్ని ఆమోదించిన రోజని విద్యార్థులు చరిత్రలో ఉన్న విషయాలను బాగా చదవాలని. ప్రతి రోజుకు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవాలని ఈరోజు కూడా ప్రాధాన్యత ఉందని అన్నారు. సంఘసంస్కర్తలు స్వాతంత్ర ఉద్యమకర్తలు ఎన్నో త్యాగాలు చేస్తే ఈరోజు మనకు ఈ జాతీయ జెండా వచ్చిందని అది గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో

కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు మరియు ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తాను ఘనంగా శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమం అనంతరం కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ మరియు విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకుని నంద్యాల పట్టణంలో శ్రీనివాస సెంటర్ నుండి సంజీవ్ నగర్ గేటు వరకు జాతీయ స్ఫూర్తిని కలిగించే నినాదాలు చేస్తూ ఎంతో ఉత్సాహంతో చైతన్యముతో విజయవంతంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో యుగంధర్ బాబు రామకృష్ణారెడ్డి మల్లికార్జున గుప్తా ప్రిన్సిపల్ సుబ్బయ్య హేమంత్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి, శ్రీకాంత్, సంపత్, మురళీధర్,లక్ష్మీ దుర్గ, కమల్ ఖాన్, ఇంతియాజ్, జాఫర్, పీజీ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.



ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

బుధవారం 23 జూలై 2025

# శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా... అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించవెూ లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడవెూ జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం



ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ

అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.

ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్య మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

### ప్రయాణకులు, సిబ్బంది దిగాక మంటలు

### అప్రమత్తం కావడంతో తప్పిన ముప్ప

న్యూఢిల్లీ,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**




ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

-------------

## ఐటి మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

### 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం




న్యూఢిల్లీ,**జూలై 22 ఆంధ్ర ప్రగతి** పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ- అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

------

## వైకుంటం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

**తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం**

**అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం**

**ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ**

**టిటిడి పలుకీలక నిర్ణయాలు...వెల్లడించిన ఇవో,ఛైర్మన్**



తిరుమల,**జూలై 22 ఆంధ్ర ప్రగతి**

తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ- నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు- వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు- ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి

మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

## త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

**ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు -మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**



నంద్యాల,**జూలై 22 ఆంధ్ర ప్రగతి ::** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.

# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.







# 'అవతార్ 3' సూపర్ అప్‌డేట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులను కట్టిపడేయగల సత్తా ఉన్న దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఆయన దర్శకత్వంలో 2009 సంవత్సరంలో వచ్చిన అవతార్ సినిమాను అప్పట్లో అద్భుతం, మహా అద్భుతం అనుకోవడం జరిగింది. 2022లో అంతకు మించి అన్నట్లుగా అవతార్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన అవతార్ కోసం సృష్టించిన ప్రపంచంను ప్రేక్షకులు మరోసారి ఆస్వాదించారు. మరో వరల్డ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అవతార్ 2 దక్కించుకున్న విషయం తెల్సిందే. అవతార్ 2 తో పాటు అవతార్ 3 ని సైతం జేమ్స్ కామెరూన్ ప్రకటించిన విషయం తెల్సిందే. 2022లో అవతార్ 2 రాగా, 2025 లో అవతార్ 3 రానున్నట్లు ప్రకటించారు. అవతార్ 2 ను 2022, డిసెంబర్ 16న విడుదల చేయడం జరిగింది. అవతార్ 3 సినిమాను 2025, డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ విషయాన్ని మరోసారి అధికారికంగా ప్రకటిస్తూ అవతార్ 3 కొత్త పోస్టర్‌ను దర్శకుడు జేమ్స్ కామెరూన్ విడుదల చేశారు. అవతార్ సినిమా ట్రైలర్ ను ఈనెలలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అవతార్ 3 సినిమా యొక్క మొదటి ట్రైలర్‌ను హాలీవుడ్ మూవీ 'ది ఫెంటాస్టిక్ ఫోర్ : ఫస్ట్ స్టెప్స్' సినిమాతో రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ ను ఈ సినిమా స్క్రీనింగ్‌కు ముందు ప్రదర్శించబోతున్నట్లుగా హాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. అవతార్ 3 ట్రైలర్ అంచనాలను మించి ఉంటుందని తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం

పవన్ కళ్యాణ్‌కి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న హీరోల జాబితాలో పవన్ కళ్యాణ్ ముందు వరుసలో ఉంటాడు. పైగా పవన్ ఫ్యాన్స్ యావరేజ్ ఏజ్ 25 ఏళ్ల నుంచి 30 ఏళ్లు అని చెప్పుకోవచ్చు. అందుకే ఆయన సినిమా విడుదల కాబోతుంది అంటే రచ్చ మామూలుగా ఉండదు. ఆయన నుంచి సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఆయన రాజకీయాల్లో బిజీ కావడం, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం వంటి కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చాయి. నాలుగు.. ఐదు ఏళ్ల క్రితం ప్రారంభం అయిన ఈ సినిమాలను పవన్ కళ్యాణ్ ఇప్పుడు పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. క్రిష్ దర్శకత్వంలో మొదలైన హరిహర వీరమల్లు సినిమా ఆలస్యం కావడంతో దర్శకుడి చేతులు మారింది. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పూర్తి అయిన ఈ హరిహర వీరమల్లు సినిమాను జులై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో టికెట్ల రేట్ల విషయంలో ఒక క్లారిటీ వచ్చింది. అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు అయ్యాయి. పవన్ ఎప్పుడూ లేనిది ఈ సినిమా విషయంలో చాలా నమ్మకంగా మాట్లాడుతున్నారు. ఎప్పుడూ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా ముందుకు రాని పవన్ కళ్యాణ్ ఈసారి మీడియాతో మాట్లాడాడు, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కూడా చాలా గట్టిగానే తన వాయిస్‌ను సినిమా గురించి వినిపించారు. పవన్ మాటలతో రెచ్చి పోయిన ఫ్యాన్స్ ఫస్ట్ డేను ఎంజాయ్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను అలంకరించే పని ఇప్పటికే ప్రారంభం అయ్యింది. క్వింటాల్స్ లో పేపర్స్‌ను థియేటర్‌లలో జల్లేందుకు గాను అభిమానులు ఇప్పటికే కట్టింగ్స్ రెడీగా పెట్టుకున్నారు. అంతే కాకుండా భారీ కటౌట్‌లు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు రాష్ట్రాల్లో సినిమా విడుదల కాబోతున్న థియేటర్ల వద్ద పండుగ వాతావరణం ఇప్పటికే ప్రారంభం అయింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లు గత రెండు మూడు నెలలుగా మినిమం ప్రేక్షకులు లేక పోవడం వల్ల మెయింటనెన్స్ లేకుండా ఉన్నాయి. ఇప్పుడు వాటి దుమ్ము దులిపేందుకు యాజమాన్యాలు సిద్ధం అవుతున్నాయి.




# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

## ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.

---

# సన్ ఆఫ్ సర్దార్ 2.. ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు- - ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు- ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు



రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.

